

## కుంభం

ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు
**ఆదాయం: 8 వ్యయం: 14**
**రాజపూజ్యం: 3 అవమానం: 5**

**చైత్రం:** గ్రహస్థితి మిశ్రమంగా ఉంది. కొన్ని విషయాలలో అనుకూలత, కొన్నింటిలో ప్రతికూలత ఉంటుంది. వివాహాది శుభకార్య ప్రయత్నాలు ముందుకు సాగుతాయి. వృత్తి, వ్యాపారాల్లో ఆశించిన మేర లాభాలు పొందలేకపోతారు.

**వైశాఖం:** ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతారు. అనవసరమైన ఆలోచనలను పక్క నపెట్టి కార్య నిర్వహణపై మనసు నిలపాలి. ఆస్తి వ్యవహారాల్లో బంధువర్గంతో వివాదాలు తలెత్తుతాయి. అనవసరమైన చర్చలకు దూరంగా ఉండండి.

**జ్యేష్ఠం:** ఖర్చుల నియంత్రణ అవసరం. వ్యాపారంలో ఆకస్మిక లాభాలు పొందుతారు. కొత్త పనులు వాయిదా పడతాయి. కోర్టు కేసులతో ఇబ్బందులు ఉంటాయి. విద్యార్థులకు శ్రమ అధికం అవుతుంది.

**ఆషాఢం:** సమయానుకూల నిర్ణయాలు తీసుకుంటారు. ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతారు. సంఘంలో గౌరవ, ప్రతిష్ఠలు పెరుగుతాయి. వాహనం వల్ల ఖర్చులు ఉంటాయి. ఆత్మీయులు, స్నేహితులతో విభేదాలు తలెత్తుతాయి.

**శ్రావణం:** గ్రహస్థితి అనుకూలంగా ఉంది. ఉద్యోగులకు అధికారుల ఆద రణ లభిస్తుంది. కుటుంబ పెద్దల సహకారం పొందుతారు. శుభకార్య ప్రయ త్నాలు ఫలిస్తాయి. అందరి సహకారంతో పనులు నెరవేరుతాయి.

**భాద్రపదం:** ఆదాయం పెరుగుతుంది. కొత్త పనులపై మనసు నిలుపు తారు. వృత్తి, వ్యాపారాలు కలిసివస్తాయి. ప్రారంభించిన పనులు నిరాటం కంగా పూర్తవుతాయి. ఆత్మీయులతో సంతోషంగా ఉంటారు. అధికారుల ప్రశంసలు అందుకుంటారు.

**ఆశ్వయుజం:** ఆర్థికంగా నిలదొక్కుకుంటారు. కొత్త పనులు ప్రారంభిస్తారు. సమయానుకూల నిర్ణయాలు తీసుకుంటారు. అందరితో స్నే హంగా ఉంటూ, పనులు పూర్తి చేసుకుంటారు. భూ వ్యవహారం లాభిస్తుంది.

**కార్తికం:** గ్రహస్థితి అనుకూలంగా ఉంది. ఆదాయం పెరుగుతుంది. ఆస్తుల మూలంగా రావలసిన డబ్బు అందుతుంది. బంధుమిత్రుల సహకారం లభిస్తుంది. పరపతి పెరుగుతుంది. వాహనం కొనుగోలు చేస్తారు.

**మార్గశిరం:** మిశ్రమ ఫలితాలు ఉంటాయి. డబ్బు విషయంలో జాగ్రత్త అవసరం. రావలసిన సొమ్ము ఆలస్యంగా చేతికి అందుతుంది. ఉద్యోగులకు పనిభారం పెరుగుతుంది. పెద్దల సూచనలు పాటించడం అవసరం.

**పుష్యం:** ప్రారంభించిన పనులలో జాప్యం ఉంటుంది. స్నేహితులతో మాట పట్టింపులు తలెత్తుతాయి. నెల చివరిలో వృత్తి, వ్యాపారాల్లో అనుకూల పరిస్థితులు ఏర్పడతాయి. లాభాలు పొందుతారు.

**మాఘం:** గ్రహస్థితి అనుకూలంగా ఉంది. వివాహాది శుభకార్య ప్రయ త్నాలు ముందుకుసాగుతాయి. మంచివారితో పరిచయాలు ఏర్పడతాయి. వాహనం కొనుగోలు చేస్తారు. వృత్తి, వ్యాపారాలు కలిసివస్తాయి.

**ఫాల్గుణం:** ఆరోగ్యంగా ఉంటారు. ఉత్సాహంతో పనులు చేస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. వృత్తి, వ్యాపారాలు అనుకూలిస్తాయి. సంయ మనంతో పనులు చేస్తారు. ప్రయాణాలతో కార్యసిద్ధి పొందుతారు.



## మీనం

పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి
**ఆదాయం: 5 వ్యయం: 5**
**రాజపూజ్యం: 3 అవమానం: 11**

**చైత్రం:** వివాహాది శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాలు లాభదాయకంగా సాగుతాయి. ఆదాయం స్థిరంగా ఉంటుంది. ఆరోగ్యంగా ఉంటారు. సంయమనంతో పనులు చేస్తారు. ఆత్మీయుల సహకారం లభిస్తుంది.

**వైశాఖం:** ప్రారంభించిన పనులు నిదానంగా పూర్తవుతాయి. ప్రభుత్వ, రాజకీయ, కోర్టు పనులలో సానుకూలత ఉంటుంది. కుటుంబంతో సంతోషంగా ఉంటారు. వివాహాది శుభకార్యాలకు హాజరవుతారు.

**జ్యేష్ఠం:** వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి. వాహనం మూలంగా ఖర్చులు ముందుకు వస్తాయి. ఆరోగ్యంగా ఉంటారు. స్నేహితులు, బంధువుల మూలంగా పనులు నెరవేరుతాయి. విద్యార్థులకు శ్రమ పెరుగుతుంది.

**ఆషాఢం:** వృత్తి, వ్యాపారాలు నెమ్మదిగా సాగుతాయి. ఖర్చులు పెరుగు తాయి. తలపెట్టిన పనుల్లో ఆటంకాలు ఎదురవుతాయి. వివాదాలకు దూరంగా ఉంటూ పనులపై మనసు నిలపడం మంచిది. దైవ దర్శనంతో ఉపశమనం లభిస్తుంది.

**శ్రావణం:** ఇంట్లో ప్రశాంత వాతావరణం ఉంటుంది. పెద్దల సహకారం లభిస్తుంది. వివాహాది శుభకార్య ప్రయత్నాలు ముందుకు సాగుతాయి. నూతన ఒప్పందాల విషయంలో ఆచితూచి వ్యవహరించాలి.

**భాద్రపదం:** ఆర్థిక ఇబ్బందులు తొలగిపోతాయి. వృత్తి, వ్యాపారాలు లాభ సాటిగా కొనసాగుతాయి. సంయమనంతో పనులు చేస్తారు. ఆత్మీయులు, స్నేహితుల కలయిక ఉంటుంది. ఉద్యోగులకు అధికారుల ఆదరణ లభిస్తుంది.

**ఆశ్వయుజం:** కొత్త పనులపై మనసు నిలుపుతారు. ఆరోగ్యంగా ఉంటూ, ఉత్సాహంగా పనులు చేస్తారు. ఆత్మీయుల సూచనల మేర పనులు చేసి, సత్ఫ లితాలను పొందుతారు. నలుగురిలో పరపతిని సంపాదిస్తారు.

**కార్తికం:** గ్రహస్థితి అనుకూలంగా ఉంది. బంధువుల సహకారం లభిస్తుంది. పిల్లల విషయంలో మంచి నిర్ణయాలు తీసుకుంటారు. విద్యార్థులకు అను కూలం. వాహనం కొనుగోలు చేస్తారు. భూ వ్యవహారము లాభిస్తుంది.

**మార్గశిరం:** విహార యాత్రలు చేస్తారు. ఆధ్యాత్మిక ప్రవచనాలకు హాజరవు తారు. ఆస్తుల విషయంలో ఉన్న సమస్యలు పరిష్కారం అవుతాయి. సరైన సమయంలో మంచి నిర్ణయాలు తీసుకుంటారు.

**పుష్యం:** ఈ నెలలో మిశ్రమ ఫలితాలు ఉన్నాయి. కొన్ని విషయాల్లో వివా దాలు ఏర్పడతాయి. ఉద్యోగులకు పనిభారం పెరుగుతుంది. భూ వ్యవహా రంలో ఇబ్బందులు ఉంటాయి. కళాకారులకు మంచి సమయం.

**మాఘం:** ఉద్యోగంలో స్థానచలన సూచన. వృత్తి, వ్యాపారాల్లో అనాలోచిత నిర్ణయాల నష్టం ఏర్పడవచ్చు. ఆస్తి తగాదాలు పరిష్కారం అవుతాయి. పెద్దల సహకారం లభిస్తుంది. స్నేహితులు, ఆత్మీయులతో పనులు నెరవేరుతాయి.

**ఫాల్గుణం:** శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. గతంలో ఉన్న సమస్యలను అధిగమిస్తారు. సంయమనంతో పనులు చేస్తారు. రావలసిన డబ్బు వస్తుంది. ఆదాయం పెరుగుతుంది. కొత్త పనులపై మనసు నిలుపుతారు.